క్లుప్తంగా

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రేణుకా ఎల్లమ్మ

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

మీ సేవ కేంద్రాల తనిఖీ

నల్లగొండ: ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల కంటే అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ–జిల్లా మేనేజర్ దుర్గారావు మీ సేవ కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. గురువారం ఆయన నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి పట్టణంలోని సుమారు 15 మీ సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల డేటాతో పాటు, ఇతర దరఖాస్తులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజు తీసుకోవాలన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నల్లగొండ: డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రో ప్రోగ్రామ్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నిమిత్తం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకురాలు అల్మాస్ పర్వీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ ఆపరేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, సాఫ్ట్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, టైపింగ్, సెక్టార్ రెడీనెస్, ఇంటర్వ్యూ స్కిల్స్ అంశాలపై రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయి 18 నుంచి 30 సంవత్సరాలలోపు వారు ఈ నెల 15లోగా నల్లగొండలోని గడియారం సెంటర్‌లో గల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవా లన్నారు. వివరాలకు 7032649925, 9177785983 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

హైవే రోడ్డు పరిశీలన

చిట్యాల: పట్టణంలోని హైవే రోడ్డుపై చేపట్టనున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను డీఎస్పీ కె.శివరాంరెడ్డి గురువారం పరిశీలించారు. వివరాలను సంబంధిత కాంట్రాక్టర్ ప్రతినిధిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంటన సీఐ నాగరాజు, ఎస్ఐ ధర్మా ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభ

నార్కట్‌పల్లి : పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ నవనీత తెలిపారు. మొదటి బహుమతి కుంభం వరుణ్‌రెడ్డి, (7వ తరగతి) రెండో బహుమతి కుంభం శివప్రసాద్ రెడ్డి (9వ తరగతి), ఐదో బహుమతి ఇద్దరు విద్యార్థులు, కన్సోలేషన్ బహుమతులు మరో 28 మంది విద్యార్థులు అందుకున్నారని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం ప్రిన్సిపాల్ మెడల్స్‌తోపాటు సర్టిఫికెట్స్ అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఏజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ ఎంఎస్ఆర్, అకడమిక్ డీన్ పరుశురాములు, ఒలింపియాడ్ ఇన్‌చార్జ్ సత్యనారాయణ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : భువనగిరి ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్ర కె.అనుజ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. గురువారం ఆరోగ్య మిత్రల సంఘం నాయకులు ఆమెకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, గౌరవ అధ్యక్షుడు భూపాల్, ఉపాధ్యక్షుడు సుమన్, నాగరాజు, మహేష్, జైపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పవళింపు సేవ



శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా గురువారం రామగిరి శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి పవళింపు సేవ కనులపండువగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులను, కార్యక్రమానికి సహకరించిన దాతలను మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు.
–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

ఆసరా పింఛన్లు మంజూరయ్యేనా !

- మూడేళ్లుగా మంజూరు కాని నూతన పింఛన్లు
- వృద్ధులు, దివ్యాంగులకు తప్పని ఎదురుచూపులు
- కనగల్ మండలంలో 500 పైగా దరఖాస్తులు పెండింగ్



కనగల్ మండలంలో ఆసరా పింఛన్లు ఇలా..

వృద్ధులు	2256 మంది
వితంతువులు	1978 మంది
దివ్యాంగులు	926 మంది
గీతకార్మికులు	771 మంది
చేనేత కార్మికులు	33 మంది
ఒంటరి మహిళలు	132 మంది

కనగల్ : ఆసరా పింఛన్ల కోసం కనగల్ మండల వ్యాప్తంగా వందలాది మంది దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. మూడేళ్లుగా నూతన ఆసరా పింఛన్లు మంజూరు కాకపోవడంతో వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు ఆందోళన చెందుతున్నారు. ఏ ఇంట్లో అయినా పింఛన్ అందుకునే వృద్ధుడు మృతి చెందితే అతడికి రద్దు చేసి భార్యకు వితంతు పింఛన్ కిందమార్చి పింఛన్ ఇస్తున్నారు. కానీ కొత్తవి పింఛన్లు మాత్రం ఇవ్వడం లేదు.

నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

మూడు సంవత్సరాలుగా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు నిత్యం కార్యాలయాలు, రాజకీయ నాయకుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా నూతన పింఛన్లు మంజూరు చేయకపోవడంతో అర్హులు ఎదురు చూస్తున్నారు.

కనగల్ మండలంలో ఇలా...

ప్రస్తుతం కనగల్ మండలంలో 6096 మందికి పింఛన్లు అందుతున్నాయి. మండలవ్యాప్తంగా వివిధ పింఛన్ల కోసం ఇప్పటివరకు 500 మందికిపైగా దరఖాస్తులు చేసుకున్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆసరా పింఛన్ మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో సైట్ ఓపెన్ చేయగానే అందులో వీరి వివరాలు నమోదు చేసి పింఛన్లు మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

నా భర్తకు పింఛన్ అందించాలి



నా భర్తకు పక్షవాతం వచ్చి మంచానికే పరిమితం అయ్యాడు. వైద్యులు సర్టిఫికెట్ ఇచ్చి రెండేళ్లు కావొస్తుంది. ఇంత వరకు పింఛన్ మాత్రం రాలేదు. నేను కూలి పనికి వెళితేనే డబ్బులు వస్తాయి. ప్రతి నెల ఆయనకు రూ.3000 మందులకే అవుతున్నాయి. ప్రభుత్వం స్పందించి నా భర్తకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలి.
–సుంకిరెడ్డి అండాలు, దోరెపల్లి

పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వొచ్చు



ఆసరా పథకం కింద అర్హులు దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇవ్వొచ్చు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ప్రభుత్వం ఆన్‌లైన్‌లో సైట్ తెరవగానే అందులో నమోదు చేస్తాం. ఇప్పటి వరకు వివిధ పింఛన్ల కోసం కనగల్ మండల వ్యాప్తంగా 500 మంది వరకు దరఖాస్తులు అందించారు.
–జయరాం ఎంపీడీఓ

వరంగల్ సభను జయప్రదం చేయాలి



నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చిరుమర్తి లింగయ్య ఇంటి వద్ద చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగాలు, పోరాటాల ద్వారా తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, చిరుమర్తి యాదయ్య, అశోక్‌రెడ్డి, మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, పసునూరి శ్రీను, రవికుమార్, దేవేందర్, నరేష్, మహేష్ ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మర్రిగూడ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్వాయి స్రవంతిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, దంటు జగదీశ్వర్, వెంకటేశ్వర్‌రావు, రామకృష్ణ, యాదయ్య, వెంకటరమణరెడ్డి, యాదయ్య, మాధవరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి జైలుశిక్ష

కట్టంగూర్ : కులంపేరుతో దూషించిన ఓ వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్షతోపాటు రూ.3వేలు జరిమానా విధిస్తూ ఎస్సీ ఎస్టీ కోర్టు జిల్లా అడిషన్ జడ్జి ఎస్.రోజారమణి గురువారం తీర్పు వెల్లడించారు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూర్ మండలం గార్లబాయిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదే గ్రామానికి చెందిన పాల్వాయి రాంరెడ్డి కులం పేరుతో దూషించాడు. ఈ విషయమై గతంలో కేసు నమోదయింది. విచారణ అనంతరం గురువారం నిందితుడికి ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.3 వేలు జరిమానా విధిస్తూ అడిషన్ జడ్జి తీర్పు వెల్లడించిందని తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

గట్టుప్పల్ : మండల కేంద్రంలో ఈ నెల 14న శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారు గీతాశ్రీనివాస్, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, షణ్ముఖీ, అంజయ్య పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

మర్రిగూడ : గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సీడీపీఓ సక్కుబాయి అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని శివన్నగూడ, కొండూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్రీలత, యశోద, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, సౌజన్య, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని ఇడికూడ, శిర్దేపల్లి గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లులు, బాలింతలకు పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయుడు శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కిరణ్, ఐకేపీ సీసీ అంజయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



గట్టుప్పల్ : తేరట్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దారు రాములు

గట్టుప్పల్ : మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రైతు సేవా సహకార సంఘం చైర్‌పర్సన్ కోడి సుష్మవెంకన్నతో కలిసి తహసీల్దారు రాములు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవరెడ్డి, సహకార బ్యాంకు సీఈఓ అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి శివ, డైరెక్టర్లు అచ్చిన శ్రీనివాస్, చెరుపల్లి ఆంజనేయులు, దోలే నర్సాజీ, భిక్షం పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని చీకటిగూడెం, కొత్తపేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ ఎస్ మధుసూదన్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈఓ జి.బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

మర్రిగూడ : శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శివన్నగూడ, ఖుదాబాక్షపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

నకిరేకల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసీల్దార్ జమురుద్దీన్ అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మిల్లులకు ఎగుమతి చేసిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ఆరబెట్టుకుని తీసుకువచ్చేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జానిమియా, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలి

మునుగోడు: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ సూచించారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 శాతం తేమ ఉన్న ధాన్యం తీసుకొస్తే క్వింటాలుకు రూ.2320 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఏఓ వెంట ఏఈఓలు ఉన్నారు.

ఎంజీయూ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని వినతి

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు గురువారం ఎంజీయూ హాస్టల్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. హాస్టల్‌లో తాగు నీటి ఇబ్బందులు ఉన్నాయని, హాస్టల్‌లో పరిశుభ్రత కూడా సరిగా లేదని ఎంజీయూ హాస్టల్ డైరెక్టర్‌కు వివరించారు. కొత్త మెస్ భవనం త్వరగా పూర్తిచేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంజీయూ ఏబీవీపీ అధ్యక్ష కార్యదర్శులు హనుమాన్, మోహన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి, విజయ్, వెంకట్, ప్రత్యూష, శ్రీనందిని, తరుణ్, సాయి, వెంకట్, మహేష్ తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్: వచ్చే నెల 20న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయం–సీఐటీయూ అవగాహన అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, సీఐటీయూ సమన్వయ కమిటీ కన్వీనర్ దండంపల్లి సత్తయ్య, అద్దంకి నరసింహ, గాదె నరసింహ, అవుట రవీందర్, కోట్ల అశోక్ రెడ్డి, సైదాచారి, పాక లింగయ్య, పి.సరిత, నగేష్, కత్తుల యాదయ్య, గంజి నాగరాజు పాల్గొన్నారు.

వేసవి తాపం తీరుతోంది ఇలా..



ఓవర్ హెడ్ ట్యాంక్ కింద వేసిన కమ్మల గుడిసె



కమ్మల గుడిసెలో సేదతీరుతున్న సాయిలు

నకిరేకల్ : వేసవిలో ఎండలు దంచి కొడుతుండడంతో జనాలు ఇళ్లలోనుంచి బయటకు రావడం లేదు. ఏసీ, కూలర్లు, ఫ్యాన్లు ఆన్ చేసుకుని వాటి కిందే కాలం గడిపేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు అయితే ఎండ వేడికి తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. అయితే ఓ 90 ఏళ్ల వృద్ధుడిని వేసవి తాపం నుంచి తప్పించేందుకు ఆయన కొడుకు ఓ ఉపాయం వేసి ఉపశమనం కలిగిస్తున్నాడు. నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామంలో ఆర్.లక్ష్మీపతి ఇంటి పక్కన మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు ఉంది. లక్ష్మీపతికి రెండు గదులు స్లాబ్, మరో రెండు గదులు రేకుల కప్పు ఇల్లు ఉంది.. అతడి తండ్రి సాయిలు ఇంట్లో ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్నాడు. తండ్రి పరిస్థితి గమనించిన లక్ష్మీపతి.. ఓవర్ హెడ్ ట్యాంక్ కింద పిల్లర్ల చుట్టూ కర్రలు కట్టి తాటికమ్మల గుడిసె వేశాడు. ఫ్యాన్ కూడా అమర్చాడు. దీంతో సాయిలు ఇందులోనే ఉంటూ వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నాడు. తన చిన్నతనంలో తల్లిదండ్రులతో కలిసి కమ్మల గుడిసెలో ఉండేవారమని, అందులో చల్లగా అనిపించేదని లక్ష్మీపతి తెలిపారు. ఇప్పుడు తన తండ్రి వేసవిలో ఉక్కపోతకు పడుతున్న ఇబ్బందులు చూసి మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకు చుట్టూ తాటి కమ్మలు కట్టి గుడిసెలా ఏర్పాటు చేశానని పేర్కొన్నారు.

తాటి కమ్మల పందిరి ఉపశమనం కలిగిస్తోంది

ఎండకాలం ఎండల నుంచి ఈ తాటి కమ్మల పందిరి ఉపశమనం కలిగిస్తోంది. నా గుడిసె వద్ద గ్రామంలోని వృద్ధులంతా వచ్చి సేద తీరిపోతున్నారు. నా చిన్నతనంలో గ్రామంలో వేప, కానుగ, మర్రి చెట్లు ఎన్నో ఉండేవి. రాత్రి వేళల్లో చెట్ల కింద అందరం మంచాలు వేసుకుని పడుకునే వాళ్లం. నేడు చెట్లను కొట్టివేయడంతో ఎండ తీవ్రత పెరిగింది. ఏసీల వాడకం పెరిగి వేడిమి మరింత ఎక్కువ అవుతోంది. గ్రామస్తులంతా మొక్కలు నాటాలి. ఇంటికి ఒక మొక్క చొప్పున నాటి పరిరక్షించాలి.
–సాయిలు, నడిగూడెం

ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

తిప్పర్తి : ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ధాన్యం కాంటాలు వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తాలు సాకు చూపి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ధాన్యం కాంటాలు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, గణేశ్, ఆకిటి లింగయ్య, పోకల శశిధర్, మంత్రాల మంగమ్మ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని నిరసన

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని అప్పాజీపేట ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల నాయకుడు పోలె సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో అప్పాజీపేట ఐకేసీ సెంటర్ వద్ద రైతులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పాజీపేట ఐకేపీ కేంద్రంలో రైతులు ధాన్యం పోసి 20 రోజులు దాటుతున్నా కొనుగోళ్లు ప్రారంభించలేదన్నారు. కార్యక్రమంలో రైతులు దేప బాల్రెడ్డి, దొడ్లపాటి యాదగిరిరెడ్డి సుధాకర్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి జాగటి మురళి అమరవాజు సైదులు దొడ్లపాటి రామ్‌రెడ్డి సునీత లక్ష్మి వెంకటరెడ్డి కాసర్ల రవీందర్‌రెడ్డి రేణుక లింగయ్య సత్తెమ్మ రామచంద్రు సునీత తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి : కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు



రామగిరి(నల్లగొండ): అప్పాజీపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

ఎస్టీపీ వినియోగంలోకి తీసుకురావాలి



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టూటౌన్: మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) ఈ నెల 20వ తేదీలోగా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి లెప్రసీ కాలనీ వద్ద ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంటనే కొత్త మోటార్లు బిగించి మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ రాములు, సత్యనారాయణ, నాగప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధర తగ్గించాలని నిరసన



నల్లగొండటౌన్: రోడ్డుపై కట్టెల పొయ్యి వెలిగించి నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు



చండూరు : నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, పాలాది కార్తీక్, సలివోజు సైదాచారి, భూతం అరుణ, అవుట రవీందర్, బొల్లు రవీంద్రకుమార్, కునుకుంట్ల ఉమారాణి, సీత వెంకటయ్య, ఆవుల గిరి, కత్తుల యాదయ్య, జేరిపోతుల సైదులు పాల్గొన్నారు.

చండూరు : పెంచిన గ్యాస్ ధర, పెట్రోల్, డీజిల్‌పై ట్యాక్స్ వెంటనే తగ్గించాలని గురువారం సీపీఎం, సీఐటీయూ నాయకులు చండూరు చౌరస్తాలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధనుంజయ్, వెంకటేశం, లింగయ్య, నరసింహ, గౌసియా, స్వామి, వెంకటయ్య, లింగస్వామి, అలివేలు, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల అదుపులో విఫలం



కూలీలతో మాట్లాడుతున్న అయిలయ్య

చిట్యాల: నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య విమర్శించారు. తాళ్లవెల్లెంల గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతన చట్టాలను అమలు చేసి కార్మికులకు, కూలీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ గ్రామ ఉపాధి హామీ కూలీల కమిటీ అధ్యక్షురాలిగా బత్తుల పద్మ, ఉపాధ్యక్షురాలిగా జనగాం శారద, కార్యదర్శిగా పగడోజు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గోపగోని కవిత తోపాటు 11 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి, మండల సహాయ కార్యదర్శి నకిరేకంటి రాములు, ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద, సంతోష, నాగలక్ష్మీ, కవిత, లిఖిత, రమణ, అరుణ, పూలమ్మ పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ కవిత బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి'

నల్లగొండ టౌన్: బీసీలను అవమానపరిచిన ఎమ్మెల్సీ కవిత బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోలు దీపెందర్ డిమాండ్ చేశారు. గురువారం బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన పోరుగర్జన సభను అవమానించేలా మాట్లాడిన కల్వకుంట్ల కవిత.. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన కవిత.. పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని దొంగ దీక్ష చేస్తోందన్నారు. పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీల గురించి, పూలే విగ్రహం గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో యలిజాల వెంకటేశ్వర్లు, బోళ్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల శ్రమదానం

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, సుంకెనపల్లి, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి, ఏపూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు 'గావ్ చలో అభియాన్' కార్యక్రమాన్ని పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు పీకే వెంకన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు మైల నర్సింహ, పొట్లపల్లి నర్సింహ గౌడ్, మైల పరమేష్, బొడిగె లక్ష్మయ్య, ఆకుల వెంకన్న, నర్రా గోపాల్‌రెడ్డి, పున్న విష్ణు, గరిషె నరేష్, నీల నర్సింహ, బుంగ రాజేందర్, సాయికిరణ్, తిరుమలేష్, కోటేష్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

కేతేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ నాయకులు, క్రియాశీలక సభ్యులు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పజ్జూరు వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల క్రియాశీల సభ్యుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాచకొండ గోపి, అయితగోని అనిత, తాడోజి నర్సింహాచారి, గోపనబోయిన కృష్ణ, నాగయ్య, విజయలక్ష్మి, జటంగి సైదులు, శేఖర్, నర్సింహ పాల్గొన్నారు.